# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

OFFICIAL REPORT

బుధవారం, మార్చి 14, 2012

13 వ శా. స. IX సమావేశం, వాల్యూం -- IV నంబరు -- 1

శక సంవత్సరం – 1933, ఫాల్గుణం – 24

**WEDNESDAY, THE 14th MARCH, 2012**

**13 L.A. IX SESSION, VOL— IV No. - 1**

**24 - Phalgun, 1933 - S.E.**

#


శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ పి. కిష్టా రెడ్డి<br>శ్రీ జి. వెంకట శేషు<br>శ్రీ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావు<br>శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి<br>శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యానారాయణ రావు<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |

శ్రీ సూరజ్ బహదూర్
శ్రీ కె. రాజ్ కుమార్
శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
శ్రీ ఎస్. రామ నరసింహం
చీఫ్ రిపోర్టర్ : శ్రీ బి.ప్రభాకర్ రావు

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## ( 13వ శాసన సభ )

## (9వ సమావేశం : పందొమ్మిదవ రోజు)

## బుధవారం, మార్చి 14, 2012

## సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

2. నక్షత్రపు గురుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

3. సభా కార్యక్రమం

సుప్రీం కోర్టు నోటీసులిచ్చిన మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేయుట గురించి

4. సభా కార్యక్రమం (కొనసాగింపు)

సుప్రీం కోర్టు నోటీసులిచ్చిన మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేయుట గురించి

------------

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## బుధవారం, మార్చి 14వ తేదీ , 2012

....

ఉ.9.00

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

MR.SPEAKER: I have received Adjournment Motions.

The Adjournment Motion given notice of by Sri G. Mallesh Garu and others regarding the need to bring about Legislation for a Welfare Board for Toddy Tappers is disallowed.

The Adjournment Motion given notice of by Sri E. Lakshiminarayana Garu regarding the need to provide immediate relief to the Ryots in drought-affected areas is disallowed.

The Adjournment Motion given notice of by Sri Julakanti Rangareddy Garu regarding the need to pay minimum wages to the contract employees of TTD is also disallowed.

All the three Adjournment Motions have been disallowed. I request all the Members to co-operate. We are losing substantial time. దయచేసి సభా సమయాన్ని వృధా చేయకండి.Government will always come forward. They have assured us yesterday also. Let us now go on to the Question Hour. Now Question No. 5166.

(తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు వివాదాస్పదమైన 26 జిఓల ఫైల్స్ సభలో పెట్టాలి అనే ప్లకార్డులు పట్టుకొని పోడియం వద్దకు వచ్చారు.)

ప్రశ్న నెం .131(5166)

131

కొప్పర్తి మెగా ఇండస్ట్రియల్ పార్క్

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

9వ సమావేశం

ప్రశ్న నెం. 5166

శ్రీ జి. వీర శివారెడ్డి, ఎం.ఎల్.ఏ., (కమలాపురం)

**గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :**

ఎ) సి. కె. దిన్నె మండలంలో కొప్పర్తి మెగా పారిశ్రామిక పార్క్ కోసం ఇప్పటి వరకు సేకరించిన భూ విస్తీర్ణం ఎకరాలలో ఎంత ;

బి) సదరు పారిశ్రామిక పార్క్‌లో ఏర్పాటు చేసే పరిశ్రమల వివరాలు ఏమిటి ;

సి) సదరు పారిశ్రామిక పార్కులో మౌలిక సదుపాయాలను సమకూర్చడానికి తీసుకున్న చర్యలు ఏమిటి ?

భారీ పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీమతి డా. జె. గీతారెడ్డి)

**సమాధానం**

ఎ). కడప జిల్లాలోని సి. కె. దిన్నె మండలంలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ లిమిటెడ్ 4532 ఎకరాల 10 సెంట్ల భూమిని సేకరించింది.

బి) కొప్పర్తిలోని మెగా పారిశ్రామిక పార్క్‌లోని పరిశ్రమల వివరాలను తెలిపే 1వ వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది.

సి) 1) కొప్పర్తి మెగా పారిశ్రామిక పార్కులో ప్రాథమిక సర్వే (మొత్తం స్టేషన్ సర్వే) పనిని నిర్వహించడం జరిగింది.

2) కడప-బళ్ళారి నుండి కొప్పర్తి వద్ద మెగా పారిశ్రామిక పార్క్‌కు అప్రోచ్ రోడ్డును (రైల్వే క్రాసింగ్, మెగా పారిశ్రామిక పార్క్ ముఖ ద్వారం మధ్యలో) ఏర్పాటు చేసే పని పురోగతిలో ఉంది.

-2-

3) పెన్నా నదిపై ఆదినిమ్మయ్యపల్లి ఆనకట్ట నుండి కొప్పర్తి వద్ద మెగా పారిశ్రామిక పార్కు యూనిట్లకు నీటి సరఫరాను సమకూర్చడానికి ప్రతిపాదించడమయింది. సాగునీటి అధికారుల నుండి నీటిని పొందడానికి అనుమతిని కోరడమయింది. కర్నూలు జిల్లాలోని సాగునీటి శాఖ చీఫ్ ఇంజనీరుకు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ లిమిటెడు ప్రతిపాదనను సమర్పించింది. ఇది ప్రాసెస్‌లో వుంది.

4) ఎస్టేట్‌రోడ్డు ప్రక్కన ఎలక్ట్రికల్ లైన్లను సమకూర్చడానికి ప్రతిపాదించడమయింది. తిరుపతిలోని ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడుకు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ లిమిటెడు ప్రతిపాదనను సమర్పించడమయింది. ఇది ప్రాసెస్‌లో ఉంది.

**శాసనసభ ప్రశ్న నెం. 5166 లోని (బి) ఖండానికి సమాధానం**

**కొప్పర్తిలోని మెగా పారిశ్రామిక పార్కులోగల పరిశ్రమల వివరాలు**

| వరుస సంఖ్య | యూనిట్ పేరు | కార్యకలాపం | స్థితి |
|---|---|---|---|
| 1. | వెన్‌శివ్ ఫార్మా కెమ్ ప్రైవేటు లిమిటెడ్ | యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియెంట్స్, ఇంటర్ మీడియేట్స్ | పని జరుగుతున్నది. |
| 2. | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ | వ్యవసాయ - ఉద్యానవన ప్రక్రియ సౌకర్యము | అమలులో ఉంది. |
| 3. | ఎస్.ఎం.హెచ్ మెటల్ & పవర్ ప్రైవేట్ లిమిటెడ్ | ఫెర్రో అల్లాయిస్ (అల్లాయిస్ మాంగనీస్, సిలికాన్) | అమలులో ఉంది. |
| 4. | బిందు ఫైరోకెమ్ ఇండస్ట్రీ | కార్బన్ / కార్బన్ బ్లాక్ & ఇతరత్రా ఇనార్గానిక్ సమ్మేళనాలు ఎన్ఇసి | అమలులో ఉంది. |
| 5. | ఆర్. ఆర్. కెమికెల్స్ | బేరియం కార్బొనేట్<br>బేరియం నైట్రేట్<br>బేరియం సల్ఫైడ్<br>సోడియం సల్ఫేడ్ పొరలు., | ఇటీవలే కేటాయించడమయింది. |
| 6. | ఎస్. ఎస్. కెమికల్స్ | బేరియం కార్బొనేట్<br>బేరియం సల్ఫేడ్<br>సోడియం సల్ఫేడ్ పొరలు., | ఇటీవలే కేటాయించడమయింది |
| 7. | కృష్ణభారతి పల్వెరైజింగ్ ఇండస్ట్రీ | చర్యాశీల కార్బన్ | ఇటీవలే కేటాయించడమయింది |
| 8. | పద్మావతి కార్బన్స్ | బారైట్ పొడి | ఇటీవలే కేటాయించడమయింది |

(అప్పటికే పోడియం వద్దనున్న తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు అక్రమ జిఓలు ఇచ్చిన మంత్రులను బర్తరఫ్ చేయాలి, ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం,** • రాజ్యం, ** రాజ్యం అనే నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

MR.SPEAKER: No slogans here. No slogans in the Podium. Please go back……

• Expunged as ordered by the Chair

శ్రీ జి. వీరశివా రెడ్డిః స్పీకర్ సర్, కడప జిల్లా చింతకొమ్మ దిన్నె మండలంలో మెగా ఇండస్ట్రియల్ పార్క్ కోసం .......

(టిడిపి పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః జిఓ కాపీలన్నీ ఇంటర్‌నెట్‌లో దొరుకుతాయి. ప్రతి రోజు సభా సమయాన్ని వృధా చేస్తే మనకే నష్టం . Let us go on with the Business.

MR.SPEAKER: I request all the Members to please go back to your seats. Let us go on with the Business. Please go back to your seats.

శ్రీ జి. వీరశివారెడ్డిః దాదాపు 4,000 ఎకరాలు ప్రభుత్వం సేకరించడం జరిగింది. అక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయుటకు మౌలిక సదుపాయాలు లేవు. అక్కడ కరెంటు, నీళ్లు, రోడ్డు, కాంపౌండ్ వాల్ కాని ఇంత వరకు ఏర్పాటు చేయడం జరగలేదు. ఇంకా మూడు నాలుగు వేల ఎకరాలు సేకరించే కార్యక్రమం కూడా జరుగుతుంది. అక్కడ ఒక ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలని ........

(టిడిపి పార్టీ సభ్యులు పోడియం వద్ద నిలబడి ''అక్రమ జిఓలు ఇచ్చిన మంత్రులను బర్తరఫ్ చేయాలి'' అని నినాదాలు చేయసాగారు.)

MR.SPEAKER: Please co-operate. Let us go on with the Question Hour. Please co-operate.

(In spite of the repeated requests of the Speaker, the TDP Members were not relenting and obstructing the Speaker from taking up Question Hour)

రెండు రోజులు సభా సమయం వృధా చేసుకున్నాము. దయచేసి సహకరించండి. ఇంకా ప్రధానమైన సమస్యలున్నాయి. వాటి గురించి చర్చించుకుందాము. ఆ అంశం గురించి తప్పకుండా మాట్లాడవచ్చు. ప్లీజ్ కోపరేట్.

(టిడిపి పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

The House is adjourned for 15 Minutes.

(The House then adjourned at 09.09 AM)

ఉ.10.10

(THE HOUSE RE-ASSEMBLED AT 10.10 A.M. WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR)

## సభా కార్యక్రమం

## సుప్రీం కోర్టు నోటీసులిచ్చిన మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేయుట గురించి

MR. SPEAKER: It is beyond 10.00 a.m. and so, all the questions are postponed. Papers if any, are deemed to have been laid on the Table of the House.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన శాసన సభ్యులు పోడియం వద్దకు వచ్చి " అక్రమ జీఓలిచ్చిన ఆరుగురు మంత్రులను బర్తరఫ్ చేయాలి " అంటూ నినాదాలు చేశారు )

క్వశ్చన్ అవర్ లేకపోయినా జీరో అవర్‌నైనా నడిపించుకుందాము. సభ్యులందరూ ఎదురుచూస్తున్నారు. అందువల్ల అయినా నడిపించుకుందాము.

శ్రీ పి. కేశవ్ (మైక్ లేకుండా) : మీరు మా వాదనను వినండి.

మిస్టర్ స్పీకర్ : దయచేసి సహకరించండి. Please co-operate. No slogans here. By giving you an opportunity to speak, I do not see how it can be resolved. Please co-operate. Slogan shouting will not help you.

(INTERRUPTIONS CONTINUED)

The House is adjourned for half-an-hour.

(The House then adjourned at 10.12 a.m.)

మ.12.00

(THE HOUSE RE-ASSEMBLED AT 12-05 P.M., WITH HON'BLE DEPUTY SPEAKER IN THE CHAIR)

## సభా కార్యక్రమం (కొనసాగింపు)

## సుప్రీం కోర్టు నోటీసులిచ్చిన మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేయుట గురించి

(తెలుగుదేశం సభ్యులు పోడియం వద్దకు వచ్చి "26జీవోలు ఇచ్చిన ఆరుగురు మంత్రులను బర్తరఫ్ చేయాలి" అని నినాదాలు చేయసాగారు)

(నినాదాల కొనసాగింపు)

("ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, ** • రాజ్యం, ** రాజ్యం" అని తెలుగుదేశం సభ్యులు పోడియం వద్ద నినాదాలు చేయసాగారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః అశోక గజపతి రాజు గారూ, మీ సభ్యులను కూర్చోమని చెప్పండి. Please call them back. సభ నడుపుదామని అనుకుంటున్నాను. దయచేసి మీరు మీ సభ్యులను కూర్చోమని చెప్పండి. Make an appeal. కూర్చోమని చెప్పండి. మీ సభ్యులను వెనక్కి పిలవండి. You call them back. ఇక్కడున్న వారిని వెనక్కి వచ్చి కూర్చుంటే తప్ప మైక్ గురించి ఆలోచించే పరిస్థితి లేదు.

(అంతరాయం)

దయచేసి కూర్చోండి. Please take your seats.

(అంతరాయం)

నరేంద్ర గారూ, మీ సభ్యులను వెనక్కి వెళ్లి కూర్చోమని చెప్పండి.

("ఆరుగురు మంత్రులు ** బాబోయ్,** " అని నినాదాలు చేయసాగారు)

(నినాదాల కొనసాగింపు)

• Expunged as ordered by the Chair

ఒకపక్క మైక్ కావాలని అంటారు, ఇంకొక పక్క ఇక్కడకు వచ్చి గందరగోళం సృష్టిస్తే ఎలా? మీకు నిజంగా మైక్ కావాలనుకుంటే, మాట్లాడాలనే ఆలోచన ఉంటే మీ సభ్యులను వెనక్కి పిలవండి.

(అంతరాయం)

వెనక్కి పిలిచి మైక్ అడిగితే అర్థం ఉంటుంది. మీరు మీ సభ్యులను వెనక్కి పిలవకుండా మైక్ అడగితే అర్థం ఏముంది? కూర్చోమని చెప్పండి. Please go back to your seats. Please take your seats.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః (మైక్ లేకుండా) మీరు మైక్ ఇస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మీ సభ్యులందరినీ వెనక్కి పిలిచి మైక్ గురించి అడగండి.

శ్రీ పయ్యావుల కేశవ్ః (మైక్ లేకుండా) మీరు మైక్ ఇస్తే వెనక్కి వస్తారు సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మీ సభ్యులందరినీ వెనక్కి పిలిచి వారి వారి స్థానాలలో కూర్చోమని చెప్పండి. మీరు ఒకపక్కన వారిని వెల్‌లోకి పంపించి, వారు స్లోగన్స్ ఇస్తుంటే మీ ఆలోచన ఏమిటో అర్థం కావడం లేదు. ముందు వారిని వెనక్కి పిలవండి.

(తెలుగుదేశం సభ్యులు పోడియం వద్దకు వచ్చి "26 జీవోలు ఇచ్చిన ఆరుగురు మంత్రులను బర్తరఫ్ చేయాలి" అని నినాదాలు చేయసాగారు)

శ్రీ పయ్యావుల కేశవ్ః (మైక్ లేకుండా) సార్ ఇటు చూడండి, అటు కాదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః కేశవ్ గారూ, నేను ఇటు చూడాలి, అటువైపు చూడాలి. మీ ఒక్కరి వైపే చూస్తే ఎలా? Please sit down.

మ.12.10

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు ః సార్, సుప్రీంకోర్టు క్లియర్‌గా ఆరుగురు మంత్రులకు, ఎనిమిది మంది ఐఏఎస్ ఆఫీసర్లకు నోటీసులివ్వమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. జడ్జి గారు చెబుతూ "మీరిచ్చిన ఎస్ఎల్‌పీ మొత్తం చదివాం. అందులో కంటెంట్స్ ఉన్నాయి, వాళ్లందరికీ నోటీసులు సెర్వ్

చేయండి ఇన్‌క్లూడింగ్ సిబిఐ" అని క్లియర్‌గా చెప్పడం జరిగింది. ఈ 26 జీఓల్లో ఈ మంత్రులు గానీ అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గానీ, ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి గానీ క్విడ్ ప్రోకో క్రింద నిధులు తీసుకున్నారు. వాళ్లకు భూములు ఎలాట్ చేయడం, మైనింగ్ లీజులు ఇవ్వడం, వాటర్ ఎలాట్ చేయడం ఇవన్నీ చేసి డబ్బులు తీసుకున్నారు అనేది సుస్పష్టంగా ఉంది. ఇందులో (ఈనాడు పేపర్‌లో) జీఓ నెంబర్లు 29, 30, 31, 1110, 1115 ల ద్వారా "నిమ్మగడ్డ ప్రసాద్‌కు చెందిన కంపెనీల ద్వారా జగన్‌కు చెందిన సంస్థలోకి రూ.800 కోట్లు పెట్టుబడుల రూపంలో వచ్చాయి" అని, " సాక్షిలో ఇండియా సిమెంట్స్ తరపున రూ.40 కోట్లు భారతి సిమెంట్స్‌లో రూ.95 కోట్లు పెట్టుబడి పెట్టడం జరిగింది" అని రాశారు. అంటే ఇది ఇండియా సిమెంట్స్ ద్వారా వచ్చింది. వీళ్లకు మూడు జీఓల్లో ఒకటి కడప జిల్లాలో ఇండియా సిమెంట్స్‌కు భూముల లీజు గడువు పొడిగించారు, వాళ్లకు వాటర్ కూడా కేటాయించారు. అదే విధంగా పెన్నా గ్రూపు ద్వారా జగన్‌కి చెందిన సాక్షిలోకి రూ.45 కోట్లు, కార్మెల్ ఏసియాలోకి రూ.23 కోట్లు పెట్టుబడుల రూపంలో వచ్చాయి. వీళ్లకు నాలుగు జీఓల ద్వారా రాయితీ ఇవ్వడం జరిగింది. అదే విధంగా జగన్ సంస్థలైనటువంటి రఘురామ్ సిమెంట్స్‌కు దాదాపు 2037.52 ఎకరాల సున్నపు రాయి లీజుకివ్వడం, 475.16 ఎకరాలు ప్రభుత్వ స్వాధీనానికి అనుమతి(మైక్ కట్ చేయబడింది).......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ముద్దుకృష్ణమ నాయుడు గారూ ఒక్క నిమిషం ధర్మాన ప్రసాదరావు గారు మాట్లాడతారు.

(టిడిపి సభ్యులచే అభ్యంతరం)

I will give mike. Please sit down.

(టిడిపి సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు)

శ్రీ ధర్మాన ప్రసాదరావు (రోడ్లు మరియు భవనాల శాఖా మంత్రి) : సార్, రెండు రోజుల నుంచి ఈ ఇస్యూ మీద సభను స్టాల్ చేస్తున్నారు. అసలు ఈ ఇస్యూ గురించి వాళ్లు ఏమన్నా స్టడీ చేశారా? ప్రధానమైన ప్రతిపక్షం ఇలాంటి అంశాన్ని పట్టుకుని, అసత్యాలు చెప్పి తెలంగాణాలో జరుగుతున్న ఎన్నికల్లో ప్రయోజనం పొందాలని చూస్తున్నారు. సుప్రీం కోర్టు వీళ్లందరికీ నోటీసులు ఇవ్వమంది, వీళ్లందర్నీ sack చేయమని చెప్పింది అని గౌరవ సభ్యులు ముద్దుకృష్ణమ నాయుడు గారు చెప్పారు. అసలు సుప్రీంకోర్టు ఏమి చెప్పింది? అసలు ఎస్ఎల్‌పీ దేని మీద వేశారో మీరు చూశారా? ఎస్ఎల్‌పీ ఎవరు వేశారు? సుధాకరరెడ్డి అనే ఒక అడ్వకేటు సుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పీ వేశారు. అసలు ఎస్ఎల్‌పీలో ప్రేయర్ ఏముందో మీరు చూశారా? అసలు ప్రేయర్ ఏమిటో కూడా మీరు స్టడీ చేయకుండా అసెంబ్లీని మీరు స్టాల్ చేసి తెలంగాణాలో ఎన్నికలు జరుగుతున్నాయి గనుక ఎన్నికల్లో ఏదో లబ్ధి పొందాలన్న ఆలోచనే తప్ప

అనేక అంశాలు ఈ రాష్ట్రంలో చర్చించడానికి ఉన్నాయి. శాసన సభ సమావేశం జరుగుతున్నది. నిన్న, ఈరోజు మీరు లేని అంశం గురించి మాట్లాడటానికి ప్రయత్నం చేస్తున్నారు. అసలు ప్రేయర్‌లో ఏముందో చెబుతాను ఒకసారి వినమనండి.

(పోడియం వద్దనున్న టిడిపి సభ్యులు "ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం –** • రాజ్యం, ** రాజ్యం" "** మంత్రులు రాజీనామా చేయాలి", "** మంత్రులను బర్తరఫ్ చేయాలి" అని నినాదాలు చేయసాగారు)

సుధాకరరెడ్డి హైకోర్టులో డిస్మిస్ చేసిన ఒక అంశం మీద ఎస్ఎల్‌పీ క్రింద వెళ్లారు. ఎస్ఎల్‌పీలో ఏమి చెప్పారంటే " Grant Special Leave to appeal against the judgment and the final order, dated 29.12.2011 passed by the Hon'ble High Court of A.P. at Hyderabad in Criminal Petition No.13993/2011". ఈ పిటీషన్ ఏమిటి? దీన్ని ఒకసారి చూస్తే హైకోర్టు ఏమన్నదంటే ఒక ప్రైవేటు వ్యక్తి క్రిమినల్ పిటీషన్ సిబిఐ కోర్టులో వేస్తే, వాళ్లు రిజెక్ట్ చేస్తే, హైకోర్టులో సింగిల్ జడ్జికి వస్తే "ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నది ఈ దశలో పిటీషన్‌ని స్వీకరిస్తే సమాంతర విచారణ మనం ఆదేశించినట్లవుతుంది " అని హైకోర్టు చెప్పింది. "సిబిఐ విచారణ పూర్తైన తరువాత మీకేమన్నా సందేహాలుంటే అందులో ఏమన్నా డెఫిషియన్సీస్ ఉంటే మీరు మళ్లీ కోర్టు ముందుకు రావచ్చు లేదా ప్రస్తుతం ఏదైతే డివిజన్ బెంచ్ దీన్ని స్వీకరించిందో అదే డివిజన్ బెంచ్‌కు అప్పీల్‌కి వెళ్లమని" చెప్పింది. హైకోర్టు తీర్పు ఇవ్వడం కూడా జరిగింది. ఈ విషయాన్ని పాటించకుండా పిటీషనర్ సుప్రీం కోర్టుకి వెళ్లాడు. సుప్రీం కోర్టు ఏమన్నదంటే ఇది స్వీకరించడానికి నోటీస్‌లు జారీ చేయమని అన్నది. నోటీస్‌లను దృష్టిలో పెట్టుకుని మీరు మంత్రులందరూ అవినీతి పరులైపోయారని వక్రీకరిస్తున్నారు. అసలు జీఓల గురించే మీకు పూర్తిగా అవగాహన లేకపోతే ఏమి చేసేది? అధ్యక్షా, మేము మౌనంగా ఊరుకోవడానికి కారణమేమంటే..... ఈ అంశంలో మీరు కోర్టుకు వెళ్లారు, మరి కొంత మంది వ్యక్తులు కూడా కోర్టుకు వెళ్లారు. దాని మేరకు ఒక ఇన్వెస్టిగేటింగ్ ఏజెన్సీ దీని మీద పూర్తిగా దర్యాప్తు జరుపుతున్నది. ఇదంతా సబ్‌జ్యూడీస్ అవుతుందని మేము ఊరుకున్నాం. దాన్ని మీరంతా వక్రీకరిస్తున్నారు.

హైకోర్టు ఏమి చెప్పింది? ఈ ఇన్వెస్టిగేషన్ పూర్తైన తరువాత డెఫిషియన్సీ ఉంటే మళ్లీ మీరు రావచ్చు అన్న మాట చెప్పింది. ఆ విషయంలో లా పాయింటు మీద స్పెషల్ లీవ్ పిటీషన్ క్రింద సుప్రీం కోర్టుకి వెళితే నోటీసులు జారీ చేయమని అంది. ఆ నోటీసులను మీరు వక్రీకరించి తెలంగాణా ఎన్నికలు జరుగుతున్నాయి కాబట్టి ఆ ఎన్నికల్లో లబ్ధి పొందాలని మంత్రులని తొలగించమని చెబుతున్నారు.

• Expunged as ordered by the Chair

మంత్రులను తొలగించమని మీరు చెబితే తొలగిస్తారా? ఇదేమన్నా మీరు చెబితే వినడానికా? సుప్రీం కోర్టు ఏమని చెప్పింది?

(పోడియం వద్దనున్న టిడిపి సభ్యుల నినాదాలు కొనసాగింపు)

అసలు స్పెషల్ లీవ్ పిటీషన్‌లో ఉన్న ప్రేయర్ ఏమిటో చెప్పండి? క్రింది కోర్టులో ఇచ్చిన జడ్జిమెంటుని మళ్లీ రెవ్యూ చేయడానికి అవకాశం ఇవ్వండని చేసిన ప్రేయర్ తప్ప ఇంకొకటి దాంట్లో లేదే? మీరు దాన్ని ఎలా వక్రీకరించగలరు? మీరు హైకోర్టుకి వెళ్లారు, మీరు కూడా మీ పార్టీ తరపున కొన్ని అంశాలను హైకోర్టులో డివిజన్ బెంచ్ ముందుకు తీసుకు వెళ్లారు. డివిజన్ బెంచ్‌లో మీరు ఏమని అడిగారు? దీన్ని సిబిఐ చేత దర్యాప్తు చేయించమని అడిగారు. సిబిఐ ఇప్పటికే ఇన్వెస్టిగేట్ చేస్తున్నది. సిబిఐ ఇన్వెస్టిగేట్ చేస్తున్నప్పుడు ఈ సభలో ఈ అంశాల మీద మాట్లాడటం ఎంత వరకు ధర్మం? సిబిఐ ఇప్పటికే కొంత మంది మంత్రులను విచారించింది. అనేక మంది ఐఏఎస్ ఆఫీసర్లను విచారించింది. ఇది జరుగుతున్నప్పుడు మీరు దీన్ని వక్రీకరించి మంత్రులను తొలగించండి అంటే మీరు తీసేయమంటే మంత్రులను తీసేస్తారా? ఇది మీరు ఎన్నికల కోసం చేస్తున్న స్టంట్ తప్ప దీనిలో ఏమన్నా వాదన ఉందా అని అడుగుతున్నాను. అసలు మీకు లీడర్‌షిప్ సరిగా ఉందా? ఈ అంశాన్ని పట్టుకుని రెండు రోజులుగా సభను స్టాల్ చేసేంత అంశమా ఇది? పత్రికలన్నీ ఏమి రాసాయో మీరు చూడలేదా? హైకోర్టులోని సింగిల్ జడ్జ్ ఇచ్చిన జడ్జిమెంటుని లా పాయింటు మీద సుప్రీంకోర్టు లో స్పెషల్ లీవ్ పిటీషన్ వేస్తే సుప్రీం కోర్టు నోటీస్‌లు జారీ చేయమని చెప్పింది. నోటీస్ ఇస్తే, హియరింగ్ ఇస్తే, లా పాయింటు మీద ఏదైనా ఒక డైరెక్షన్ ఇస్తే హైకోర్టుకి ఇస్తుంది. దాన్ని పట్టుకుని మీరు మంత్రులను తొలగించండి లేదా ఇంకో పని చేయండని రెండు రోజులుగా మీరు సభను నడపకుండా అడ్డుకుంటున్నారు. ఇదేనా ప్రధాన ప్రతిపక్షం నిర్వర్తించే బాధ్యత? మీకసలు ఒక లీడర్ లేడు. మీకు డైరెక్షన్ ఇచ్చే వాళ్లు లేరు. మీరు ఏమి చేస్తున్నా చెప్పే వాళ్లు లేరు. ఏదో పత్రికల్లో రాస్తే ప్రయోజనం పొందుదామని తప్ప దీంట్లో మంత్రులకు సంబంధించి ఆరోపణ ఉందా? సుప్రీం కోర్టు మంత్రులను తొలగించమందా? అసలు అందులో ప్రేయర్ ఏముందో మీరు చూసారా? మీరు అసెంబ్లీ సమయాన్ని ఈ విధంగా దుర్వినియోగం చేస్తారా? ప్రధాన ప్రతిపక్ష పార్టీకి ఆది తగునా అని నేను ప్రశ్నిస్తున్నాను. ఇలాంటి విషయాన్ని పట్టుకుని రెండు రోజుల నుంచి సభను ఆపుతున్నారు. రాష్ట్రంలో విద్యుత్ సమస్యల మీద రెండు రోజుల నుంచి సభలో చర్చ జరుగుతున్నది. ఈ అంశానికి సంబంధించిన అనేక విషయాలు ప్రజలకు చెప్పాలని మేము ఆతృత పడుతున్నాం. మీరు ఉపయోగించుకుంటున్నారా? రెండు రోజుల నుంచి సభను వాయిదా వేయించే ప్రయత్నంలోనే ఉన్నారు. జీఓలను పెట్టండి లేకపోతే మంత్రులను తొలగించండి అంటే మంత్రులను తొలగించమని ఏ కోర్టు చెప్పింది? అసలు పిటీషన్ వేసిన వ్యక్తి మంత్రులను తొలగించమని అడిగారా? దర్యాప్తు జరిపించడానికి అతని apprehension ఏమిటో చెప్పాడు. అది ఒక ప్రైవేట్ క్రిమినల్ పిటీషన్. ఆ పిటీషన్‌కి సంబంధించి

"ఇందులో ఏమీ ఆధారాలు లేవు, అదనంగా ఇచ్చిన ఎవిడెన్స్ ఏమీ లేదు అందుకోసం దీన్ని మేము స్వీకరించలేము" అని సిబిఐ కోర్టు చెప్పింది. దానిమీద ఆయన హైకోర్టుకు వెళ్లాడు. హైకోర్టు ఏమి చెప్పింది? "దీన్ని మేము స్వీకరించి సమాంతరంగా విచారణ చేయలేము, ఏదన్నా డెఫిషియన్సీ ఉందని భావిస్తే మరలా ఆ ఇన్వెస్టిగేషన్ పూర్తి అయిన తరువాత కోర్టుకి రమ్మని లేదా ఏదైతే డివిజన్ బెంచ్ దీన్ని స్వీకరించిందో ఆ డివిజన్ బెంచ్‌కు అప్పీల్‌కు వెళ్లమని " డైరెక్షన్ ఇచ్చింది. ఇంత క్లియర్‌గా ఇచ్చిన హైకోర్టు జడ్జిమెంటుని, అబ్జర్వేషన్స్‌ని మీరు వక్రీకరిస్తున్నారే? ఇది తగునా అని నేను ప్రశ్నిస్తున్నాను. అసలు కోర్టుకు వెళ్లిందెవరు? మీరు కూడా వెళ్లారు. కోర్టుకి ఎందుకు వెళ్లారు? సిబిఐ చేత దర్యాప్తు చేయించమని అడగటానికి వెళ్లారు. ఇప్పుడు సిబిఐ దర్యాప్తు జరుగుతున్నది గదా? ఆ సిబిఐ మీద మీకు గౌరవం లేదు. మీరు అడిగిన రిక్వెస్ట్ మీద మీకు నమ్మకం లేదు. ఇప్పుడు మళ్లీ ఇంకో వాదన తెస్తున్నారు. మీరు వాదన చేస్తే ఒక అపోజిషన్ పార్టీగా వాదన చేయవచ్చు. ఏదైనా బయట చెప్పుకోవచ్చు. కానీ శాసన సభా సమయాన్ని ఈ విధంగా వృధా చేయడం ధర్మం కాదు. ఇది ప్రధానమైన ప్రతిపక్ష పార్టీ తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించినట్లు కాదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మీకు ప్రాపర్ లీడర్‌షిప్పు లేదని నా అభిప్రాయం. ఈ ఇష్యూ మీద మీరు ఇలాగ రెండు రోజుల నుంచి సభను స్టాల్ చేయడం కరెక్ట్ కాదు. మంత్రులను తొలగించమని సుప్రీం కోర్టు ఎక్కడ చెప్పింది? అసలు సుప్రీం కోర్టు ముందున్న ప్రేయర్‌లో కూడా హైకోర్టు రిజెక్ట్ చేసిన పిటీషన్‌లోని డెఫిషియన్సీకి సంబంధించిన లాపాయింటు మీద స్పెషల్ లీవ్ పిటీషన్ ద్వారా అప్పీల్‌కి వెళితే దాన్ని మీరు వక్రీకరించి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఇది కరెక్ట్ కాదు.

(పోడియం వద్దనున్న టిడిపి సభ్యులు మంత్రి ధర్మాన ప్రసాదరావును డిస్మిస్ చేయాలని నినాదాలు చేయసాగారు)

మ.12.20

ఇది కరెక్టు కాదండీ. ఇక్కడ సీనియర్ లెజిస్టేటర్లు వున్నారు. మీరెవరైనా బాధ్యత తీసుకోండి. పద్ధతి ప్రకారం ఇది కరెక్టు కాదని మీ సభ్యులకి చెప్పి సభ నడవడానికి అవకాశమివ్వాలని కోరుతున్నాను. రెండు రోజుల నుండి అనేకమైన ప్రజా సంబంధమైన అంశాలు చర్చకు రావాల్సి వుంది. మీరు సమయాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. దీనివల్ల మీరు ప్రజలకు ఏం సిగ్నల్ ఇస్తున్నారు? మాకు కేవలం రాజకీయ లబ్ది తప్ప, నిజంగా ప్రజల సమస్యలు చర్చించాలి, దానికి కొన్ని పరిష్కారాలు రావాలనే తాపత్రయం మీలో లేనట్లు కనిపిస్తోంది. ఇలాంటి మాటలతో ప్రజల్ని మీరు మోస పుచ్చలేరు, సమాజాన్ని మోస పుచ్చలేరు. ఇది సాధ్యమయ్యేది కాదు. ఇన్వెస్టిగేషన్ సాగుతుంది. ఇలాంటి దశలో ఇంకా డీటెయిల్స్‌లోకి పోవడమనేది ధర్మం కాదని ప్రభుత్వం తరపున మనవిచేస్తున్నాను. ఇది సబ్-జ్యుడిస్ అవుతుందని కూడా నేనంటున్నాను. మీరు చెప్పింది సత్యదూరం. సుప్రీంకోర్టు ఏ మంత్రినీ మంత్రివర్గం నుండి తొలగించమని

చెప్పలేదు. మంత్రులు తప్పు చేశారని కూడా చెప్పలేదు. అసలు కోర్టుకు వెళ్లిన వ్యక్తే ఇలాంటి విషయాల మీద కోర్టుకు వెళ్లలేదు. కేవలం నోటీస్ అని అంది. కోర్టు అసలు అడ్మిట్ చేయలేదు. ఒకవేళ అడ్మిషన్ జరిగినా కూడా క్రింది కోర్టులో ఇచ్చిన తీర్పు మీద వున్నటువంటి లోపాలు, లా పాయింట్ల మీద చర్చ జరుగుతుందే తప్ప ఇది చర్చనీయ అంశమే కాదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. కాబట్టి, ఇలా మిస్‌లీడ్ చేయకండి. ఇది కరెక్టు కాదని మనవిచేస్తున్నాను. దయచేసి తెలుగుదేశం పార్టీ నుండి ఎవరైనా సీనియర్ లెజిస్లేటర్స్ జోక్యం చేసుకుని ఆ కుర్రాళ్లకి (పోడియం వద్ద నున్న టిడిపి సభ్యులకు) చెప్పాలని, తెలియనటువంటి వాళ్లకి నచ్చజెప్పి సరైన పద్ధతుల్లో ఈ హౌస్ నడవడానికి సహకరించాలని కోరుతున్నాను.

(పోడియం వద్ద నున్న టిడిపి సభ్యులచే సభకు అంతరాయం)

MR.DEPUTY SPEAKER: Please go back to your seats. I request you to go back and occupy your seats. Let's run the House. నరేంద్రకుమార్ గారూ... దయచేసి మీ సభ్యులందర్నీ కూర్చోబెట్టండి. కూర్చోమని చెప్పండి. ఇది చాలా పరమ పవిత్రమైన సభ, ప్రజలచేత ఎన్నుకోబడిన చట్ట సభ. మీరు ఈ విధంగా వెల్‌లోకి వచ్చి అరవడం వల్ల ప్రజలకు మనం మేలు చేసిన వాళ్లం కాము. దయచేసి ప్రతి నిమిషాన్ని, ప్రతి క్షణాన్ని ప్రజా సమస్యలపై చర్చించేందుకు వినియోగించుకోవాలి. Please go back to your seats. Please appeal to your members to come back to their seats. Minister for Legislative Affairs, can you appeal to the respected Members? Please appeal to them.

('ఆరుగురు ** • మంత్రులు రాజీనామా చేయాలి ' అంటూ పోడియం వద్ద నున్న టిడిపి సభ్యులు నినాదాలు చేశారు)

శ్రీ డి. శ్రీధర్ బాబుః అధ్యక్షా, నేను మీ ద్వారా గౌరవ తెలుగుదేశం పార్టీకి సంబంధించిన సభ్యులను కోరుతున్నాను. అనేకమార్లు గౌరవ స్పీకర్ గారు కూడా ఇదే విషయంపై అన్ని రాజకీయ పార్టీలను తమ చాంబర్లోకి పిలిచి వారితో మాట్లాడటం జరిగింది. ఈ రోజు సుప్రీంకోర్టు ఇచ్చిన 'issue notice' అన్న రెండు పదాలపై స్పష్టమైన రీతిలో వారికి చెప్పడం జరిగింది. నేను వారిని కోరుతున్నాను. సభను సజావుగా జరపడానికి, విద్యుత్‌పైన జరుగుతున్న చర్చల్లో పాల్గొని, రైతులకు గాని, కమర్షియల్ యూజర్స్‌కు గాని వారికున్న సమస్యలపట్ల వారు మంచి సజెషన్స్ ఇస్తే బాగుంటుంది. ఈ రోజు ఈ చర్చ ముందుకు సాగేందుకు వారిని సహకరించమని కోరుతున్నాను. దయచేసి, అన్నింటినీ రాజకీయం

• Expunged as ordered by the Chair

చేయొద్దని కోరుతున్నాను. ఈ రోజు స్పష్టంగా ఇంతకుముందే పెద్దలు ధర్మాన ప్రసాదరావు గారు కూడా చెప్పారు. ఈ విషయం పట్ల ఇక్కడ సీనియర్ లెజిస్లేటర్లు వున్నారు...

(పోడియం వద్ద నున్న తెలుగుదేశం సభ్యులు శ్రీ డి. నరేంద్రకుమార్ నుండి అంతరాయం)

MR.DEPUTY SPEAKER: You ask your members to go back to their seats. You request them to occupy their seats. You request them. I am asking the Legislative Affairs Minister to appeal to the Members. I am asking the leaders to request their Members to occupy their seats. Please ask them to occupy their seats.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః వాళ్లకు మైకు ఎట్లా ఇస్తారండీ? మాకు మైకివ్వండి...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః ఇక్కడ సీనియర్ సభ్యులున్నారు. గాలి ముద్దుకృష్ణమ నాయుడు గారు, అశోక్ గజపతి రాజు గారు చాలా మంది సీనియర్స్ వున్నారు. Please request your members to occupy their seats. Legislative Affairs Minister garu, please appeal to them. Please request them.

శ్రీ డి. శ్రీధర్‌బాబుః అధ్యక్షా, ఇప్పుడు వారు అడిగే డిమాండు కూడా న్యాయబద్ధంగా వుండాలి. ఒకసారి జీఓలు కావాలన్నారు. మాది ట్రాన్స్‌పరెంట్ గవర్నమెంట్. జీఓలన్నీ కూడా నెట్‌లో వుంటాయనే విషయం వారిక్కూడా తెలుసు. కేవలం రాజకీయం చేయాలనే ఉద్దేశంతో రాజకీయం చేస్తున్నారే తప్ప మరొకటి కాదు. ఈ రోజు ఫైల్స్ విషయమే చెబుతాను. ఆ రోజు ప్రైవేట్ పిటీషనరు ఈ 26 జీఓల పైన సిబిఐ స్పెషల్ కోర్టుకు వెళ్లినప్పుడు, ఇవన్నీ కూడా further process of investigation లో వున్నాయని చెప్పి కేసు డిస్మిస్ చేయడం జరిగింది. మీరొక్కసారి సిబిఐ స్పెషల్ కోర్టు ఇచ్చిన తీర్పు చూస్తే, ప్రైవేట్ పర్సన్ ఇచ్చిన పిటీషన్ ప్రొటెస్ట్‌లాగా వుంది, కంప్లైన్ట్‌లాగా లేదని స్పష్టంగా వారు ఆర్డర్‌లో మెన్షన్ చేయడం జరిగింది. కాబట్టి రాజకీయ కోణంలో వారిని ఆలోచన చేయొద్దని కోరుతున్నాను.

ఈ రోజు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ మీద మనందరికీ ఒక నమ్మకం, గౌరవం వుంది. ఎందుకంటే చట్టాల ద్వారా ఏర్పాటు చేసిన ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ అది. ఈ రోజు చట్టసభకు సంబంధించిన ప్రధానమైన అంశం ఏదన్నా వుంటే అన్ని విషయాలు కూడా డిస్కస్ చేసుకోవచ్చు. కానీ, ఈ రోజు కేవలం సుప్రీంకోర్టు 'issue notice' అని చెప్పిన దాన్ని రాద్ధాంతం చేసి, రాజకీయం చేసి లబ్ది పొందే ఆలోచన చేయొద్దని, సహకరించమని కోరుతున్నాము. దయచేసి తెలుగుదేశం పార్టీకి సంబంధించిన సీనియర్ సభ్యులను గాని, మిత్రులను గాని మరొక్కసారి కోరుతున్నాను. చర్చించాల్సినవి అనేక అంశాలున్నాయి. వ్యవసాయం విషయంలో మనం మాట్లాడుకుందాం. షార్ట్ నోటీస్ క్వశ్చన్ వచ్చేది వుంది. పవర్ మీద

వుంది. డ్రౌట్ మీద వుంది. కరువుపైన చర్చ నడుస్తోంది. వాటిపైన వారిచ్చే మంచి సూచనలు కూడా పరిగణనలోకి తీసుకుందామనే ఆలోచన మేం చేస్తుంటే, వారు మాత్రం సభా సమయాన్ని వృధా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వాళ్లకి ఇది సబబేనా అధ్యక్షా? అపోజిషన్‌కు సంబంధించిన పెద్దలందరూ కూడా దీంట్లో ఇంటర్వీన్ కావాలి. ఇంటర్వీన్ అయ్యి ఛైర్‌కు సహకరించాల్సిన అవసరముంది. నేను మరొక్కసారి వారిని కోరుతున్నాను. ఛైర్‌కు సహకరించి సభ సజావుగా జరగడానికి వారిని సహకరించవలసిందిగా కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER: The Legislative Affairs' Minister is appealing. Please sit down. All of you sit down.

(పోడియం వద్దనున్న టిడిపి సభ్యులచే అంతరాయం కొనసాగింది)

Please go back to your seats. Then only I can think of giving the mike to your people. Please go back. Please go back to your seats. I am requesting you. I am appealing to you. Please go back to your seats.

(Interruptions)

Please go back to your seats. It is a most respectful House. Do not do like this. Please go back to your seats. When you are asking for mike you see that your Members go back to their seats. Please go back to your seats. If you go back then I will think of giving mike to you. Julakanti Ranga Reddy garu.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా, ఇప్పుడూ.. మూడు రోజుల నుండి ఈ సమస్యపైనే చర్చ జరుగుతోంది. తరువాత సుప్రీంకోర్టు ఇచ్చిన నోటీసులను బేస్ చేసుకుని మంత్రులు రాజీనామాలు చేయాలనే డిమాండు నుండి చివరికి అందరం కూడా స్పీకర్ గారి దగ్గర ఒప్పుకోవడం జరిగింది. కనీసం ఆ 26 జీఓలకు సంబంధించిన పేపర్లన్నీ తమ దగ్గర పెట్టమని కోరాం. అవన్నీ స్పీకర్ గారి దగ్గర పెట్టండి. ఒకరోజు టైమిచ్చి దానిపైన డిస్కస్ చేద్దాం. ఎందుకంటే శాసన సభ కంటే....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః ఒక్క నిమిషం... మీరు అడిగిన దానికే మంత్రి గారు రెస్పాండ్ అవుతున్నారు. It is good. I am requesting the Members to go back to their seats.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః సార్, నేను మాట్లాడేది కంప్లీట్ కాలేదు. ఇప్పుడు గౌరవ మంత్రులు ఇద్దరు మాట్లాడారు. సార్, మాకు అర్థం కావడం లేదు. రాజీనామా చేస్తారా, లేదా అన్నది వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నాం, ఆ విషయం వదిలెయ్యండి. కానీ, జీఓ కాపీలు గాని, వాటికి సంబంధించిన పేపర్లు గాని

హౌస్ ముందు పెట్టడానికి ఎందుకు వెనకాడుతున్నారు సార్? అది కూడా అన్యాయమైన డిమాండ్ అవుతుందా? .....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః ధర్మాన ప్రసాద రావు గారూ...

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, ఇప్పుడూ.. నేనొక విషయం తెలియక అడుగుతాను. అశోక్ గజపతి రాజు గారు గాని, కొంతమంది తెలుగుదేశం పార్టీ సభ్యులు డివిజన్ బెంచ్‌కు పోయి మీరేమడి గారండి, ఈ జీఓలపైన సిబిఐ చేత దర్యాప్తు జరిపించమని ఒక రిక్వెస్ట్ చేశారా, లేదా? సిబిఐ దర్యాప్తు జరుగుతున్నదా, లేదా? సిబిఐ దర్యాప్తు జరుగుతున్నటువంటి తరుణంలో ఆ విషయాన్ని పక్కన పెట్టి, మళ్లీ సభలో ఆ విషయాన్ని చర్చించాలని అంటున్నారు. ఒకసారి సిబిఐ తాలూకు దర్యాప్తు జరుగుతున్నప్పుడు, ఆ విషయాన్ని హౌస్‌లో చర్చించి ప్రభుత్వం దానికేమన్నా సమాధానమిస్తే ఆ ఇన్వెస్టిగేషన్‌ను తప్పుదారి పట్టించే, ఇన్‌ఫ్లుయెన్స్ చేసే ప్రమాదం లేదండీ? ఎలా అడుగుతారు మీరు? మీరే కదా కోర్టుకు వెళ్లారు. దాని మీద దర్యాప్తు జరిపించాలని కోరారు కదా? దేశంలోనే ఒక అత్యున్నతమైన ఇన్వెస్టిగేటింగ్ ఏజెన్సీ దర్యాప్తు జరుపుతున్నది కదా? దర్యాప్తు జరపమని మీరే కదా కోరారు. రానివ్వండి.. అందులో వాస్తవాలేమిటో వెలుగులోకి రానివ్వండి. వాస్తవాలు వచ్చిన తరువాత సందర్భముంటే అవసరమైన నిర్ణయాలు ప్రభుత్వం కూడా తీసుకుంటుంది. ఎన్నికలు జరుగుతున్నాయి గనుక ఇక్కడేదో ప్రమోషన్ క్రియేట్ చేయాలని, లేనిది వున్నట్లు చెప్పాలని ప్రయత్నించడం కరెక్టు కాదు. మేం విడుదల చేసిన జీఓలు అన్నీ వున్నాయి. మేం కోరితేనే సిబిఐ ఎంక్వైరీకి ఆదేశించడం జరిగింది. దర్యాప్తు జరుగుతూవుంది. అందర్నీ ప్రశ్నిస్తున్నారు. ఔట్‌కం రానివ్వండి. వచ్చిన తరువాత ఈ అంశం గురించి ఫర్దర్‌గా ఆలోచించడం కరెక్టు గాని, ఇప్పుడు మళ్లీ దాంట్లో ఇంటర్వీన్ అవుతామనడం కరెక్టు కాదు. మెయిన్ అపోజిషన్ కూడా ఎంక్వైరీ చేయాలని కోరింది. ఆ కోరిందే ఇప్పుడు జరుగుతోంది. అలాంటప్పుడు మీరెందుకు మళ్లీ ఇలాంటి ఆలోచనలు తీసుకు వస్తున్నారు.

మ.12.30

మీరు చెప్పినట్లు, సుప్రీంకోర్టు ఏ వ్యక్తులను తప్పు పట్టడం గానీ, ఏ వ్యక్తుల మీద చర్యలు తీసుకోమని గానీ, ఆ అంశమే ఇప్పుడు లేదండి. సుధాకర్‌రెడ్డి అనే న్యాయవాది అసలు సుప్రీంకోర్టును కోరిందేమంటే, హైకోర్టు నా పిటీషన్‌ను డిస్మిస్ చేసింది. ఆ లా పాయింట్ మీద స్పెషల్ లివ్

పిటీషన్‌తో సుప్రీంకోర్టు వెళ్లాడు. ఆ మేరకు వినడానికి నోటీసులు అన్నారు. ఆ నోటీసును పట్టుకొని మంత్రులు రిజైన్ చేయాలంటే, కేవలం బయటి ప్రజలను మభ్యపెట్టడానికి, మోసగించడానికి తప్ప ఇందులో ధర్మమేముంది? అందులో లీగల్ పాయింట్ ఏముంది? ఏ అంశాన్ని పట్టుకొని మమ్మల్ని రిజైన్ చేయమంటున్నారు? దర్యాప్తు జరుగుతున్నది, అత్యున్నతమైన ఎంక్వైరీ జరుగుతుంది, దానిని జరగన్వీండి. దాని నుండి అవుట్ కం రానివ్వండి. దానికి సహకరించే కార్యక్రమం మనం చేయాలి తప్ప, దానిని అడ్డుకునే ప్రయత్నం గానీ, దానిని ఇన్ఫ్లుయెన్స్ చేసే ప్రయత్నం గానీ, ఇటు ప్రభుత్వ పరంగా అటు అపోజిషన్ పరంగా చేయకూడదన్నది నా అభిప్రాయం. అందుకోసం ఆ డిమాండే సహేతుకమైనది కాదని, ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్ : అశోక్ గజపతి రాజు గారూ.. దయచేసి You request all your members. I will give you the mike. I want to give you the mike. మెంబర్స్‌ని ఇక్కడ పోడియం దగ్గర పెట్టి, అల్లరి చేసుకుంటూ మైక్ పర్మిషన్ అడగటంలో అర్థం లేదు. You request them. What is this? No. No. Please go back to your seats. At least, have respect to your leader.

(అంతరాయం)

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, through you I want to make a submission and set the records straight. Sir, this House is a constitutional body. భారతీయ రాజ్యాంగంలో చట్టసభకి ప్రభుత్వం జవాబుదారీతనంగా ఉండాలి అని...

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER: No running commentaries, please.

శ్రీ పి.అశోక్ గజపతిరాజు : ఇప్పుడు కోర్టులు అనేది కూడా రాజ్యాంగంలో They are the creatures of the Constitution of India. ఇక్కడ కోర్టులను ఒక స్క్రీన్‌గా వాడటానికి మేము అంగీకరించలేము.

(అంతరాయం)

The statutory bodies are statutory bodies. The constitutional bodies are constitutional bodies. ఈ హౌసులో మెజారిటీ వాళ్లకు తెలియని విషయం కాదు, గవర్నమెంటు ఫార్మ్ చేస్తుంది. They are accountable to this august House. The major Opposition is asking the Government to be accountable to this august House. ఇప్పుడు హౌసుకి అకౌంటబుల్‌గా ఉండాలంటే ఈ అసాధారణమైన పరిస్థితుల్లో ఏమి చేయాలి? అనేది పెద్ద ప్రశ్నగా ఉత్పన్నమైయ్యింది. హౌసులో మెంబర్స్ ఏమంటారు? మాలాంటి మనుషులు ఏమి ఆశిస్తారు?

(అంతరాయం)

Sir, What is this? Sir, What is this?

SRI D. SRIDHAR BABU: I request the senior Member here. సీనియర్ మెంబర్ గారిని కోరుతున్నాను. ఆ విధమైన మాటలు మాట్లాడటం, ఈ సభకు శోభనిస్తుందా సార్? **• మంత్రులని ఎప్పుడు అంటారు సార్? ప్రైమాఫసి ఎవిడెన్స్ కూడా లేదు. చట్టసభల పైన నమ్మకం లేక మీరే కోర్టుకు వెళ్లారు. ఈ 26 జీఓల పరంగా సీబీఐ పరిధిలోకి తీసుకురమ్మని మీరు కోరారు, మేము కాదు కోరింది. Then it becomes sub judice now. దాని తర్వాతనే సబ్‌జుడీస్ కావడం జరిగింది. దాని తర్వాత వాళ్లు చూడండి సార్, 26 జీఓలని సీబీఐ పరిధిలోకి తీసుకురండని చెప్పి, ఇప్పుడు ఆ సంబంధిత ఫైళ్లను చట్టసభ ముందు పెట్టమని అడుగుతున్నారు. .. two different stands from the same. Please make a note of it. major opposition party. They do not have any respect for this institution.

అందుకోసమే, సీబీఐ పరిధిలోకి తీసుకురావాలని వారు హైకోర్టుకు వెళ్లడం జరిగిందా లేదా? ఒక్కసారి సభకు చెప్పాల్సిన అవసరం ఉంది. దాని తర్వాత ఈ రోజు ఆ ఫైళ్లన్నింటినీ తిరిగి సభలో పెట్టమంటున్నారు. మేము అడుగుతున్నాము. ఈ రోజు మా గౌరవ సహచర మంత్రుల పైన సుప్రీంకోర్టు పరంగా ఏ విధమైన అభియోగం లేదు, ఎలిగేషన్ కూడా లేదు. He has only challenged the verdict of the High Court. The prayer has been specified. ధర్మాన ప్రసాదరావు గారు మాట్లాడుతూ ప్రేయర్ గురించి చెప్పారు. ఇష్యూ, నోటీస్ అనే రెండు పదాలకి పెద్దలు గాలి ముద్దుకృష్ణమ నాయుడు గారు మొత్తం బ్లాంకెట్‌గా అందరికీ నోటీసులు ఇవ్వమన్నారు. ఎస్ఎల్‌పీ పరంగా తీసుకున్న నిర్ణయం చెప్పడం జరిగింది. సభను ప్రక్కదారి పట్టించకండి, ప్రేయర్‌లో ఆ విధమైన అంశం లేదు. స్పష్టంగా చెబుతున్నాము. సభను, ఈ రాష్ట్ర ప్రజానీకాన్ని ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. దీనిని గమనించమని కోరుతున్నాము. మరొక్కసారి చెబుతున్నాము. He has to withdraw his words. ** మంత్రులు అని పదే పదే మాట్లాడుతున్నారు. This is not good and we take it as totally un-parliamentary. Unless and until prima facie is there and found either by them or by the

---

• Expunged as ordered by the Chair

Court it is not good. Nobody is supposed to speak like that. We do not expect a senior Member to speak in this way. It is very sad to speak in this way.

ఆ విధంగా మాట్లాడటం, మీరు సభకు డైరెక్షన్ ఇచ్చే విధంగా, ఏ విధంగా చేస్తే బాగుంటుందని, మీరు ఇచ్చే మంచి సజెషన్స్ గానీ, ఏ విధంగా సాల్వ్ చేద్దాం, సభ సజావుగా జరగడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుందని, నేను గౌరవ డెప్యూటీ స్పీకర్‌గారిని కోరుతున్నాను. వారు వాడిన పదాలను విత్‌డ్రా చేసుకోవాలని, ఆ పదాలను రికార్డుల నుండి తొలగించాలని కోరుతున్నాను. అదే విధంగా వారు ఆ విధమైన పదాలను ఉపయోగించవద్దని తమరి ద్వారా గౌరవ పెద్దల్ని కోరుతున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: I appreciate this Legislative Affairs' Minister for bringing to my notice that I have said something unparliamentary.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్ ః ** • మంత్రులు అనే పదం.

SRI P. ASHOK GAJAPATHI RAJU: What I really mean is those Ministers who have been responsible for looting public money – If he what exactly means or if he is very confused differently I withdraw it. What I mean is those Ministers are responsible for looting public fund. That is what exactly I mean. If it is personal allegation I will withdraw. I am not proficient in Telugu.

SRI D. SRIDHAR BABU: Sir, He is a senior Hon'ble Member. We look upon him like that. But, we take very strong objection. It is totally unwarranted. He cannot categorize the summary in the words which he has used. We take strong objection. We demand unconditional apology from him.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir,If I have to apologize to the people of Andhra Pradesh – to those sections who have looted the people of Andhra Pradesh I am sorry.

మ.12.40

Sir, If I have to apologize to the people of Andhra Pradesh, I have to apologize to those Sections which have been looted. I am sorry, I cannot do that. I have certain limitations. I know my parliamentary rights. This House is a Constitutional Body. I am talking of the Constitution of India. The Constitutional bodies like a Court or Assembly, they are creatures of the Government. Investigating agencies whether Government of India or State Government their reports are coming out regularly. On one side their reports are coming, and on the other side, we find that the pubic money is missing. There has been a theft sir, where has the theft happened? We are also responsible for the public fund. When we are responsible for the public fund, we have to see these funds are properly for the development and welfare, but should not be misappropriated by a bunch of people. When the Government is trying to be not transparent, we demanded that

• Expunged as ordered by the Chair

all those concerned papers. There are Hundreds of thousands of Government orders, but we are only asking for 26 specific Government Orders/papers to be placed before the Speaker in this august House.

I am also aware that any Citizen can get this information through Right to the Information Act. Any Indian Citizen is entitled to get this information. Sir,. What is our demand? Our demand is that so called Hon'ble Ministers should resign from their Office. If that is not agreed, the Leader of the House kindly rise to the occasion and dismiss them.. That is also not agreed upon. Atleast, some action to be taken towards cancellation of those Government Orders, even that has not been done. Recovery of stolen fund that has not been shown. Agencies which have asked this Government for permission to prosecute those involved, even those permissions are not given.

(కొందరు తెలుగుదేశం సభ్యులు "వివాదాస్పదమైన 26 జి.ఓలను వెంటనే సభ ముందు పెట్టాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను చేబూని " ** •మంత్రులను వెంటనే బర్తరఫ్ చెయ్యాలి" అనే నినాదాలు చేస్తూ పోడియం దగ్గరికి వెళ్లారు)

శ్రీ వట్టి వసంత కుమార్ః అధ్యక్షా, అధ్యక్ష స్థానాన్ని బ్లాక్‌మెయిల్ చెయ్యడం కరెక్ట్ కాదు. ఈ హౌస్ ద్వారా రాష్ట్ర ప్రజలను పెడదోవ పట్టించే కార్యక్రమాన్ని ప్రధాన ప్రతిపక్ష నాయకులు చేస్తున్నారు. సుధాకర్ రెడ్డి అనే ఒక అడ్వకేట్ స్పెషల్ సి.బి.ఐ కోర్టులో పిటిషన్ వేశాడు. స్పెషల్ సి.బి.ఐ కోర్టులో వారి ప్రార్థన ఏమిటంటే సి.బి.ఐ వారి 26 జి.ఓలకు సంబంధించి ఇన్‌వెస్టిగేషన్ చేస్తున్నారు. ఆ పిటిషన్‌లో 14 మంది వ్యక్తులు అక్యూజ్డ్‌గా ఉంటే దాంట్లో ఆరుగురు మంత్రులు, ఎనిమిది మంది సీనియర్ ఐ.ఏ.ఎస్ అధికారులను విచారణ పరిధిలోకి తీసుకొని విచారించాలని పిటిషన్ వేయడం జరిగింది. దాని మీద సి.బి.ఐ కోర్టు క్లియర్ కట్‌గా ఒక డెసిషన్ ఇచ్చింది."When the Learned Judge in the Special Court dismiss the said application as it is beyond the scope of the powers of the Court to give such directions to an Investigating Agency."

............ ఈ రకమైన డైరెక్షన్ ఇవ్వడానికి అనేక సుప్రీంకోర్టు తీర్పులను కూడా ఉదాహరణలోకి తీసుకున్నారు. స్పెషల్ సి.బి.ఐ కోర్టు ఇచ్చిన ఆర్డర్ మీద సంబంధిత పిటిషన్‌దారుడు హైకోర్టును ఆశ్రయించడం జరిగింది. హైకోర్టు కూడా మొత్తం కేసును పరిగణనలోకి తీసుకొని విచారించి కింద కోర్టు ఇచ్చిన ఆర్డర్‌ను నిర్ధారించి ఈ రకంగా ఆర్డర్లు ఇవ్వడానికి వీలు లేదు కాబట్టి సంబంధిత పిటిషన్‌ను అంగీకరించడం లేదని డెసిషన్ ఇవ్వడం జరిగింది. దాని మీద వారు సుప్రీం కోర్టుకు వెళ్లి స్పెషల్ సి.బి.ఐ కోర్టు, హైకోర్టు ఇచ్చిన ఆర్డర్లను ఛాలెంజ్ చేశారు. దాంట్లో కేటగారికల్‌గా వారి ప్రేయర్ ఏమిటంటే పిటిషన్‌లో పేర్కొన్న 14 మంది వ్యక్తులను సి.బి.ఐ విచారణ పరిధిలోకి తీసుకురమ్మని కోరారు. సుప్రీం కోర్టులో ఈ కేసు విచారణ ధర్మాసనం ముందుకు వచ్చిన సందర్భంలో వారిచ్చిన ఆర్డర్ ఏమిటంటే "

---

• Expunged as ordered by the Chair

ఇష్యూ నోటీస్" అంటే  సుప్రీం కోర్టు సంబంధిత కేసును అడ్మిట్ చెయ్యకుండా అవతలి వారి వాదనలను విన్న తర్వాతనే ఈ కేసును పరిగణనలోనికి తీసుకోవాలా వద్దా అనేది నిర్ణయించుకుంటాం, కాబట్టి ప్రతివాదుల యొక్క వాదనలను రాతపూర్వకంగా సుప్రీం కోర్టులో సబ్‌మిట్ చెయ్యమని దాని అర్థం. అంతేగాని ఇందులో ఏ ఒక్కరిని తప్పు పట్టడం గాని, గిల్టీ అని గాని, మాల్ ప్రాక్టీస్ జరిగిందని గాని, ఫండ్స్ మిస్‌యూజ్ జరిగాయనేవి లేకుండానే ప్రతిపక్షాలు ఈ రకంగా ఎగ్జిబిట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు.

గౌరవ అశోక్ గజపతి రాజు గారికి నిజంగా ఈ సభ మీద విశ్వాసం ఉండి ఉంటే ఈ సభలోనే 26 జి.ఓలను పెట్టి చర్చించాలని గతంలోనే కోరేవారు.  కానీ దానికి భిన్నంగా అశోక్ గజపతి రాజు గారు మరియు వారి పార్టీకి చెందిన మాజీ ఎం.పీ., ఎర్రన్నాయుడు గారు హైకోర్టులో 26 జి.ఓలను ఛాలెంజ్ చేస్తూ పిటిషన్ వేశారు.  26 జి.ఓలకు సంబంధించిన మొత్తం సబ్జెక్ట్ సబ్‌జుడిస్ అయిందన్న విషయం కూడా వారికి తెలుసు. సబ్‌జుడిస్ మ్యాటర్‌ను ఇక్కడ చర్చించడానికి వీలు లేదన్నది కూడా వారికి తెలుసు. పైపెచ్చు ఆరుగురు మంత్రుల మీద అభియోగాలొచ్చాయి కాబట్టి వారు రాజీనామా చెయ్యాలంటున్నారు లేదంటే సభా నాయకుడు వారిని తొలగించాలని అంటున్నారు. ఇప్పటివరకు ఆరుగురు మంత్రుల మీద ఏ రకమైన ఎలిగేషన్‌లూ ప్రూవ్ కాలేదు.  ఏ రకమైన మాలాఫైడ్స్ ఎగ్జిబిట్ కాలేదు.  ప్రతిపక్ష సభ్యులు గతాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలి.  1989 సంవత్సరానికి ముందు ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు స్వర్గీయ ద్రోణంరాజు సత్యనారాయణ గారు వంద అభియోగాలతో హైకోర్టులో ఒక పిటిషన్ వేస్తే దాంట్లో ఏడు అభియోగాలు ప్రైమాఫెసీ there is a case of copying అని హైకోర్టు స్ట్రిక్చర్స్ పాస్ చేసింది.

తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రబాబు నాయుడు గారు ఏలేరు కుంభకోణంలో  సోమశేఖర కమిషన్‌ను వేశారు అందులో అశోక్ గజపతి రాజు గారు కూడా పార్టీనే. ఏలేరు కుంభకోణంలో విచారణకు సోమశేఖర కమిషన్‌ను నియమిస్తే ఆ కమిషన్ విచారణ సాగకుండా స్టే  తెచ్చుకున్నారు.

లిక్కర్ కొనుగోలు స్కాంలో ప్రైమాఫెసీ అభియోగాలున్నాయని ఆ రోజు కోర్టులు నిర్ధారిస్తే అప్పుడు వారు రాజీనామా చెయ్యకుండా ఇప్పుడు ఆరుగురు మంత్రులను రాజీనామా చెయ్యమని అడగడానికి వారికి ఏ రకమైన హక్కు ఉన్నది.  అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు గారు గానీ చంద్రబాబు నాయుడు గారు గానీ రాజీనామా చేసి ఉంటే ఇప్పుడు ఆరుగురు మంత్రులను రాజీనామా చెయ్యమని అడిగే నైతిక హక్కు మీకు ఉండేది. ఎన్.టి.రామారావు గారు, చంద్రబాబు నాయుడు గార్లను దోషులుగా కోర్టు నిర్ధారించినా కూడా ఏ రకంగా రియాక్ట్ గాని మనుషులు ఈ రోజు కేవలం రాజకీయ దురుద్దేశంతో ఎవరో ఒక అడ్వకేట్ సి.బి.ఐ ఇన్‌వెస్టిగేషన్ పరిధిలోకి తీసుకరమ్మని పిటిషన్ వేస్తే, దానిని

అడ్డం పెట్టుకొని ఆ ఆరుగురు మంత్రులను తొలగించాలి లేదంటే వారు రాజీనామా చెయ్యాలని అడిగే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదని నేను ఈ సభాముఖంగా తెలియజేసుకుంటున్నాను. ఏలేరు స్కాం మీద సోమశేఖర కమిషన్‌ను నియమిస్తే దాంట్లో నిజానిజాలు బయటికి రాకుండా కోర్టుకెళ్లి స్టే తెచ్చుకున్న వీరు నిజాయితీ గురించి మాట్లాడుతారా? (శ్రీ అశోక్ గజపతి రాజునుద్దేశించి) దాంట్లో మీరు కూడా అక్యూజ్డ్ అన్న సంగతి మర్చిపోకండి.

మా ప్రభుత్వం పారదర్శకంగా ఉంది. మా ప్రభుత్వం ఎటువంటి దర్యాప్తుకైనా సుముఖంగా ఉంది. దయచేసి we will have to await for the court's decision. ఇప్పటి వరకు సుప్రీంకోర్టు సంబంధిత కేసును అడ్మిట్ చేసుకోలేదు. అసలు ఆ కేసు అడ్మిసబులా కాదా అన్నది కూడా ఇంతవరకు వారి పరిగణనలోనికి రాలేదు. వాస్తవాలు వక్రీకరించి అభియోగాలు మోపి రాజకీయ దురుద్దేశంతో ఇప్పుడు జరుగుతున్న మధ్యంతర ఎన్నికలలో లబ్ది పొందాలనే ఉద్దేశంతో దీనిని ఒక నాటకం కింద తయారు చేశారని ఈ సభాముఖంగా మీకందరకీ తెలియజేసుకుంటున్నాను.

మ.12.50

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: అశోక్ గజపతి రాజు గారు, మాట్లాడండి.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Sir, I had misfortune of being interrupted twice. We are a Constitutional Body. I am not discussing the Courts here. Sir, the Constitution of India allows every citizen to go to Court. There is no bar going to Court; anybody can go to the Court, the law of the land . Any enquiry Commission can summarize anybody as witness , any Indian Citizen as a witness. He is by land bind to go before the Commission and give information as they understand it. That is a different issue altogether. Sir, why is this Government trying to hide behind the Court’s Judgment. It is a responsible Constitutional Body. The point is we want to make the Government responsible as per the Constitution of India. That is why, we have asked for these concerned G.O.s and the relevant papers to be placed before the Speaker.

(INTERRUPTIONS FROM TREASURY BENCH MEMBERS)

శ్రీ వట్టి వసంత్ కుమార్: అధ్యక్షా...........

MR.DEPUTY SPEAKER: Yes. Vatti Vasanth Kumar garu, Hon'ble Minister.

(INTERRUPTIONS FROM T.D.P. MEMBERS)

శ్రీ వట్టి వసంత్ కుమార్: అధ్యక్షా,  గౌరవ అశోక్ గజపతి రాజు గారు, Constitutional Bodies గురించి, వాటి functions  గురించి మాట్లాడుతున్నారు. మీరు గమనించండి.  పోయిన నెలలో ఎమ్మార్ కేసుకు సంబంధించి, చంద్రబాబు నాయుడు గారి హయాంలో జరిగిన భూ కేటాయింపులపై విచారణ చేయాలంటూ, సుప్రీమ్ కోర్టులో జగతి పబ్లికేషన్స్ వారి తాలూకు ఒక పిటీషన్ వేయడం జరిగింది. అందులో చంద్రబాబు నాయుడు గారిని కూడా ఆ కేసు విచారణ పరిధిలోకి, వారి యొక్క పదవీ కాలాన్ని కూడా  పరిగణనలోకి తీసుకోవాలని ఈ పిటీషన్ పడితే, ఆ రోజున సుప్రీమ్ కోర్టు, సి.బి.ఐ. వారు ఇచ్చిన సమాధానానికి సంతృప్తి పడి, చంద్రబాబు నాయుడు గారి  హయాంను కూడా  ఈ విచారణ పరిధిలోకి తీసుకురండి అని చెప్పి డైరెక్షన్ ఇచ్చింది. అంటే, అందులో చంద్రబాబు నాయుడు గారు ఒక నేరస్థుడనా దాని అర్థం?  చంద్రబాబు నాయుడు అందులో ఒక ముద్దాయనా దాని అర్థం?  కాదే!  మేం అవునని అనడం లేదు.  ఇది కూడా similar case.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు, సర్వశ్రీ డి.నరేంద్ర కుమార్, దేవినేని ఉమామహేశ్వరరావు, చిన్నం రామకోటయ్య, ఎ.ప్రవీణ్ కుమార్ రెడ్డి, శ్రీమతి తానేటి వనిత, శ్రీమతి కోళ్ల లలిత కుమారి,  శ్రీమతి పరిటాల సునీత గౌరవ సభాపతి పోడియం నిల్చొని ** • మంత్రులను బర్తరఫ్ చేయాలని, అంటూ నినాదాలు చేస్తూ, సభకు అంతరాయం కల్గించసాగారు).

అధ్యక్షా, ఈ సందర్భంగా .............

(తెలుగు దేశం పార్టీ సభ్యుల చేత సభకు అంతరాయం)

MR.DEPUTY SPEAKER: Minister garu, please sit down.

The House is adjourned to meet again at 9.00 a.m. tomorrow.

(Then the House adjourned at 12.55 p.m. to meet again tomorrow  at 9.00 a.m. ie., Thursday, the 15th  March, 2012)

• Expunged as ordered by the Chair